

వివరాలు మెయిన్‌లో

పుస్తకాలతోనే జ్ఞానాభివృద్ధికి మార్గం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 16 నవంబరు , 2026 | పేజీలు : 4

ప్రాణాలు చెరువులోనేనా?

సేఫ్టీ ఐరన్ రెయిలింగ్ కార్యరూపం దాల్చేదెన్నడు?

సొంత నిధులు రూ.20లక్షలతో ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక చొరవ

కాంట్రాక్టర్ కుదిరినా నేటికీ నిర్మాణానికి నోచుకోని అమలు

తాత్కాలిక బారికేడ్లు ,హెచ్చరిక బోర్డులు ప్రాణాలకు భరోసానా?

రెగ్యులర్ యాక్సిడెంట్స్ పరిపాటిగా మారిన వైనం..కాంట్రాక్టర్ గ్రహణం



ప్రజాపక్షం/భుదాన్‌పోచంపల్లి: పోచంపల్లి పట్టణ శివారు గ్రామం జలాల్‌పురం చెరువు కట్ట ప్రమాదకర మూల మలుపు వద్ద సేఫ్టీ ఐరన్ రెయిలింగ్ నిర్మణ పనులు నేటికీ నోచుకోక కార్యరూపం దాల్చేదెన్నడు?అని పాలకుల చిత్తశుద్ధిని శంకిస్తూ ప్రశ్నిస్తున్నారు ఆ రోడ్డున వెళ్లే ప్రయాణికులు,వాహనదారులు.ఈ చురువు కట్ట వద్ద రోడ్డు మలుపు అత్యంత ప్రమాదకరంగా ఉండడంతో గత కొన్ని సం.లుగా వాహనాలు అదుపుతప్పి ఎన్నో ఆక్సి డెంట్స్ జరిగి చెరువులో పడి కొందరు ప్రాణాలు కోల్పోయి మృత్యువాత పడితే చాలా మంది తీవ్ర గాయా లతో బయటపడ్డ సంఘటనలు ఎదుర్కొన్నప్పటికీ ప్రమా దాల నివారణకోసం నేటికీ శాశ్వత పరిష్కారం చూపక పోవటం ఒక రకంగా నిర్లక్ష్యమనే చెప్పక తప్పదు.ప్రతి పక్ష,విపక్ష నాయకులైతే ఘాటుగానే ప్రజాప్రతినిధులను విమర్శిస్తున్నారు.నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ధర్నాలకు దిగు తామని యువత హెచ్చరిస్తున్నారు.

టూరిస్టుల తాకిడీ ఎక్కువే..ప్రమాదాలూ ఎక్కువే

పోచంపల్లి పట్టణం హైదరాబాద్‌కు కూతవేటు దూరం లోనే ఉండటమేకాక ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పట్టుచీరల నిలయం, యునెస్కో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ కావటం వల్ల దేశవిదేశాల నుండి సాధారణంగానే ప్రయాణికుల రద్దీ ఎక్కువాగానే ఉంటుంది.అందువల్ల రాత్రి పగలు అని తేడా అని లేకుండా ట్రాఫిక్ ఒక మోస్తరుగా ఉంటుంది. ఈ మలుపు వద్ద రాత్రి వేళల్లో రెగ్యులర్ వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడుతూనే అదృష్టవశాత్తు కొందరు గాయాలతో చికిత్స పొంది ప్రాణాలు కాపాడు కుంటున్నారు.చెరువులో పడి శవాలై తేలిన వారూ ఉన్నారు.యిక కొత్త ప్రయాణికులు,వాహనదారులైతే పైగా రాత్రిపూట ఈ దారి వెంట వస్తూ ఆదమరిస్తే వాహనం నేరుగా చెరువులోకే.ఇలాంటి సంఘటనలు కోకొల్లలు.గతంలో హైలోడ్‌తో ఉన్న ఇటుక లారీ సైతం ఫల్టీ కొట్టి చెరువులో పడిపోయింది.సం.లుగా ఈ తంతు ఇలాగే కొనసాగుతూనేవుంది కానీ పరిష్కారం నేటికీ నోచుకోలేదు.ప్రమాద హెచ్చరిక బోర్డులు,సోలార్ ఎల్ ఈడి బ్లింకింగ్ లైట్స్,బారీకేడ్లు ఏర్పాటు చేశారు పోలీ సులు మాత్రం.

గతంలో వరుస కారు ప్రమాదాలతో ఆందోళన చెందిన గ్రామస్తులు యువకులు వాహనదారులు ధర్నా, రాస్తారో కోలు చేసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాలు,రక్షణ దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన ఐరన్ సేఫ్టీ రెయిలింగ్ నిర్మించేం దుకు రూ.20లక్షల సొంత నిధులను మంజూరు చేశారు.కాంట్రాక్టర్‌ను నియమించినప్పటికీ నేటికీ పనులు మొదలుకాకపోవటం గ్రహణంగా మారింది.ఇటీ వలే ఇదే విషయం గురించి కాంట్రాక్టర్‌పై పోస్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్త చేసారు.పనులు ప్రారంభంకాకపోతే కాంట్రాక్టర్‌ను మారుస్తానని హెచ్చరించారు ఎమ్మెల్యే. ప్రమాదాల తీవ్రత,పోచంపల్లి బ్రాండ్,ప్రయాణికుల ప్రాణాలు,రోడ్డు లంబ కోణ మలుపు,పక్కనే చెరువు, వరుస ఘటనలు దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదా లను నివారించేందుకు అధికారులు, కాంట్రాక్టర్ సమ న్వయం చేసుకొని ఎమ్మెల్యే హామీని నిలబెట్టేందేకు వెంటనే రోడ్డు కర్వ్ వద్ద ఐరన్ సేఫ్టీ రెయిలింగ్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు పౌరులు.

కదలని ఎల్ఆర్ఎస్ ఫైల్స్


వివరాలు మెయిన్‌లో

మున్సిపల్ కార్యాలయం చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణ

అందుబాటులో ఉండని ఇన్‌చార్జి టిపిఒ

బిఐలను అడిగితే టిపిఒ లాగిన్‌లో పెండింగ్ అంటూ సమాధానం

సింగిల్‌విండో ఫైల్స్‌కే అధిక ప్రాధాన్యత

'నేడు' కలెక్టరేట్‌లో బాలల ప్రజావాణి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16న(నేడు) సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సాధారణ ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాలల హక్కులపై సమా జంలో అవగాహన పెంపొందించడంతో పాటు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, పాఠశాలల్లో మౌలిక వస తులు, విద్యా సమస్యలు, గ్రామాలు, కాలనీల్లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు, పాఠశాలలకు రవాణా సౌకర్యం వంటి అంశాలపై ఫిర్యాదులు స్వీకరించను న్నట్లు వివరించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, పౌష్టి కాహారం, మధ్యాహ్న భోజనం, బాలల భద్రత, సంరక్షణ, రక్షణకు సంబంధించిన సమస్యలతోపాటు ఇతర అవస రాలపై పిల్లలు నేరుగా అధికారులకు వినతిపత్రాలు అంద జేయవచ్చని తెలిపారు.

మూడు నల్ల వ్యవసాయ చట్టాలను మరో రూపంలో తీసుకొచ్చే కుట్రను తిప్పికొడుదాం

వ్యవసాయ రంగాన్ని విస్మరించి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోదీ ప్రభుత్వం

నిజమైన దేశభక్తులం కమ్యూనిస్టులం.. మతతత్వ శక్తుల కుట్రలను సాగనివ్వం

నల్లగొండ గడ్డపై ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభ చారిత్రాత్మకం

నల్లగొండలోజరిగిన ఎఐకెఎస్ బహిరంగ సభలో మాజీ ఎంపి బృందాకారత్



వివరాలు మెయిన్‌లో



ఎస్‌సి మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కానుకుంట్ల రమేష్

ప్రజాపక్షం/యాదాద్రిభువనగిరి: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్, జిల్లా అధ్యక్షులు చెరుకు వెంకటేష్‌లు యాదాద్రిభువనగిరి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా భువనగిరి పట్టణానికి చెందిన కానుకుంట్ల రమేష్ నియమిస్తూ నియమిస్తూ నియామక పత్రం ఆదివారం అందజేసారు. కానుకుంట్ల రమేష్ బాల్యం నుండి స్వయంసేవక్ , ఏబీవిపీ కళాశాల కార్యదర్శిగా కళాశాల అధ్యక్షునిగా నగర సంయుక్త కార్యదర్శిగా తెలంగాణ విద్యార్థి ఉద్యమాలు చురుగ్గా పాల్గొన్నారు బీజేవైఎం భువనగిరి పట్టణ కార్యదర్శిగా, పట్టణ ఉపాధ్యక్షుడిగా, పట్టణ అధ్యక్షునిగా రెండు పర్యాయాలు నిర్వహించారు ప్రస్తుతం ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కావడం జరిగింది. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్, జిల్లా అధ్యక్షులు చెరుకు వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పాశం భాస్కర్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

బీర్ల ఫౌండేషన్ చేయూత



ప్రజాపక్షం/మోటకొండూర్: మోట కొండూరు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జాంగిర్ కూతురు వివాహ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో పేదింటి ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయంగా పెళ్లి కానుకని మోట కొండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య, ఉపసర్పంచ్ వంగాల నిఖిత మహేందర్, వార్డు సభ్యులు బొల్ల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రేగు రమేష్, సీనియర్ నాయకులు భూమండ్ల ఇస్తారి, మోటే మల్లేష్,ఎత్తరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి

ప్రజాపక్షం/భువనగిరి రూరల్: వెండి తెర సూపర్ స్టార్, మాజీ పార్లమెంటు సభ్యులు ఘట్టమనేని కృష్ణ నాలుగో వర్ధంతిని ఆదివారం భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 'రాష్ట్ర మహేష్ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహ, కొడారి వెంకటేష్, ఎండి షరీఫ్, కానుకుంట్లరమేష్ కోటి, వైస్ ప్రెసిడెంట్ నీల ఆంజనేయులు, సూపర్ స్టార్ కృష్ణ సేవా సమితి నాయకులు పోకల యాదగిరి పాల్గొన్నారు.



ట్రస్టులు సేవా కార్యక్రమాలకు నిలయాలు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ట్రస్టులు సేవా కార్యక్రమాలకు నిలయాలని ప్రభుత్వాలు చేరుకోలేని చోటకు ట్రస్టులు చేరుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడలో నూతనంగా నిర్మించిన సూర్యాపేట జిల్లా శ్రీకృష్ణ సేవా ట్రస్టు భవనాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, రైతు కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, బిసి ఉద్యమ నాయకులు వట్టె జానయ్య యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రముఖ వైద్యులు, శ్రీకృష్ణ సేవా ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు



చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రస్టు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మర్యాద సైదులు, బడుగుల శ్రీనివాస్, పోలెబోయిన నర్సయ్య, సుంకరబోయిన శ్రీనివాస్, గొడ్డేటి సైదులు, మట్టపల్లి రాము, రాజు పాల్గొన్నారు.

రాజకీయ ఒత్తిడితోనే మిర్యాలగూడ జిల్లా సాధ్యం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకొచ్చి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని జిల్లా సాధన సమితి నాయకులు తమ్మడబోయిన అర్జున్, తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్, బీజేపీ పట్టణ నాయకుడు చిలుకూరి శ్యామ్, ఎంసీపీఐయు నాయకుడు పోతుగంటి కాశీలు పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ అతిథి గృహంలో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష, ప్రజాసంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు అనేది ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అని, ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజకీయ పార్టీలన్నీ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నూతన జిల్లాల ఏర్పాటు సమయంలోనే మిర్యాలగూడ జిల్లా విషయంలో వివక్ష చోటుచేసుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మరోసారి నూతన జిల్లాల ఏర్పాటు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో మిర్యాలగూడ జిల్లాను కూడా ఆ ప్రక్రియలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన ధనుంజయ నాయుడు, గుండెబోయిన నాగేశ్వరరావు, నాగరాజు, మాలోతు దశరథ నాయక్, దాసరాజు జయరాజు, కృష్ణ కాంత్ నాయక్, ఎండి.షోయాబ్, రవికుమార్, కాశీ యాదవ్, పరమేష్, పున్న రాములు, నాయని భాస్కర్, తిరుమలగిరి అశోక్, తిరుమలగిరి అంజి, ఉపేందర్, శ్రీనివాస్, మక్లానాయక్, చిలక శ్రీనివాస్, అజయ్ కుమార్, బచ్చలకూరి శ్రీనివాస్, కృష్ణ, ఈశ్వర చారి, మహేష్ గౌడ్, జోసెఫ్, మంద శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేపై రైతులతో ఆర్‌డిఓ ముఖాముఖి

ప్రజాపక్షం/మర్రిగూడ :మండలంలోని బట్టుపల్లి భూముల రీసర్వేలో భాగంగా మొదటి దశలో సోమవారం మన బట్టుపల్లి ఫంక్షన్ హాల్‌లో రైతులతో ముఖాముఖి చర్చ, అవగాహన సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి హాజరవుతారు.భూముల రీసర్వే చేయడం జరిగింది. సర్వేలో భాగంగా సర్వే చేసిన భూముల వివరాలను రైతుల వారీగా ఫారం12 ద్వారా నోటీసులను రైతులందరికీ ఇవ్వడం జరిగింది. మీరు తీసుకున్న నోటీసులలో భూముల వివరాలను మరియు సర్వే చేసినప్పుడు వచ్చిన వ్యత్యాసాల సమస్యలపై ఉన్న సందేహాల నివృత్తి మరియు రీసర్వేపై ఇతర విషయాలపై అవగాహన కొరకు రైతులతో చర్చ జరుగుతున్నందున రైతులందరూ ఈ సదస్సులో పాల్గొనాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు వాట్సాప్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

వెంటేషంకు ఘననివాళి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:కప్రాయిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఆరుముళ్ల వెంకటేషంకు పలువురు రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు.జూలూరు గామంలోని శుభం గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన సంతాప సభకు ముఖ్య అతిథులగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూల వెంకటేశ్ యాదవ్ జూలూరు పిఏసిఎస్ చైర్మన్ కళ్లె రాఘవరెడ్డి జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కాసుల అంజయ్య గౌడ్ జూలూరు పిఏసిఎస్ వైస్ చైర్మన్ మక్తాల రమేష్ గౌడ్‌లు హాజరయ్యి చిత్రపటానికి పూలమాలలు వేసి అయన చేసిన సేవలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య, మాజి మర్కెట్ కమిటి డైరెక్టర్ లాలయ్య ఉపసర్పంచ్ దాసరి నర్సింహా,మార్గం వెంకటేషం,పిండి అశోక్ గోదాసు ప్రవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులకు నియామక పత్రాలు

ప్రజాపక్షం/మర్రిగూడ :మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్‌పిటిసి మేతరి యాదయ్య,మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య మండల కమిటీ సభ్యులతో కలిసి గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.తమ్మడపల్లి అధ్యక్షుడిగా జిల్లా శివ, తిరుగండ్లపల్లి అధ్యక్షుడిగా ఆయిల్ రమేష్, కొండూరు అధ్యక్షుడిగా కర్నాటి నరసింహ, వట్టిపల్లి అధ్యక్షుడిగా బూరెల బిక్షపతి,భీమనపల్లి అధ్యక్షుడిగా జిల్లా శంకర్,కమ్మగూడెం అధ్యక్షుడిగా గొల్లపూడి అజయ్‌లకు నియామక పత్రాలను అందజేశారు.





ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు నల్లేరుపై నడకే

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు నల్లేరుపై నడకేనని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రు నాయక్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు, అవగాహన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేయడం ద్వారా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మరో మారు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు భాష, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, శివరాం, పాల్వాయి లక్ష్మణ్, నాగరాజు, ప్రభాకర్, నరేష్, రాము, అశోక్, బాబు, సాయి పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు



ప్రజాపక్షం/దేవరకొండ; దేవకొండ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పట్ల ఆసక్తి చూపుతూ ఆదివారం డిండి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యులు, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు జంగిలి కొండల్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డిఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పార్టీలో చేరిన వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్, వెంకటేష్‌యాదవ్, సుధాకర్, జిల్లా నాయకులు సైదులు, భిక్షపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో హరికృష్ణ, ఆంజనేయులు, సాయికుమార్, మహేందర్, అరవింద్, సతీష్, ఖాజా ఉన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తాజ్‌పూర్

ప్రజాపక్షం /భువనగిరిరూరల్: భువనగిరి మండలం లోని తాజ్‌పూర్ గ్రామ పంచాయతీని ప్లాస్టిక్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం తాజ్‌పూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల గాలి, నేల, నీరు కలుషితమై మానవాళి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తిని పశువులు మరణిస్తున్నాయని, భూమిలో ప్లాస్టిక్ చేరడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు. RSK ఫౌండేషన్ ద్వారా నిత్యావసరాల కోసం జ్యూట్ బ్యాగులు, శుభకార్యాల్లో వినియోగం కోసం స్టీల్ ప్లేట్లు మరియు గ్లాసులు గ్రామస్తులకు అందిస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఆర్టీలో ఉచిత శిక్షణ..

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి మండలం జలాల్‌పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ శిక్షణా సంస్థలో స్వయం ఉపాధి ఆధారిత ఉచిత శిక్షణ కోసం అర్హులైన యువతీ యువకుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తోంది. బికామ్ పాస్‌తో ఎకౌంట్స్ ఎక్సిక్యూటివ్, పదిపాస్‌తో ఆటోమోబైల్ టై వీలర్ సర్వీస్ టెక్నీషియన్ స్వల్పకాలిక మూడు నెలల కోర్స్‌ల కొరకు ఆప్లై చేయడానికి చివరి తేది 18. నేరుగా చివరి రోజు కూడా అడ్మిషన్స్ జరుగుతాయని సంస్థ చైర్మన్ ఎన్.కిషోర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి,శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వయసు 18 నుండి 28సం.ల గల విద్యార్థులు తమ ఒరిజినల్ ,జిరాక్స్ సర్టిఫికేట్స్,ఆధార్ క్యాస్ట్, పాస్ పోటోలతో సంస్థలో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9133908000, 9505625488, 9133908222,9948466111నంబర్లకు సంప్రదించాలని సూచించారు.



మండల సర్పంచుల ఫోరం కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ ‌: పెన్‌పహాడ్ మండల సర్పంచుల ఫోరం నూతన కమిటిని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షులుగా నాతాల వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులుగా ముత్తి నేని శ్రీను, భూక్య జామా నాయక్, ఒగ్గు రవి, ప్రధాన కార్యదర్శిగా ఇటుకల శ్రీను, కార్యదర్శిగా పొనుగంటి నరేందర్ నాయుడు, కోశాధికారిగా కవిత ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సర్పంచుల సహకారంతో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో నూతన కమిటి కృషి చేస్తుంద న్నారు. అనంతరం కమిటిని ఘనంగా సన్మానించారు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తూముల భుజంగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక భద్రత ప్రభుత్వ బాధ్యత



ప్రజాపక్షం/మోతె ‌: అర్హులైన వారికి ఫించన్లు మంజూరు చేసి సామాజిక భద్రత కల్పించే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నామవరం గ్రామంలో నూతన పెన్షన్ పత్రాలు లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు ఫించన్లు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దైద శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకన్న, కార్యదర్శి మౌనిక పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా తోట

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ‌: రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా సూర్యాపేట పట్టణానికి చెందిన తోట శ్యాంప్రసాద్ నియామకమయ్యారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్‌కు అభినందనలు తెలిపారు. సొసైటీ ద్వారా జరిగే సేవలను మరింత ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల జిల్లా చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, వైస్ చైర్మన్ బండారు రాజా, ట్రెజరర్ పెద్దిరెడ్డి గణేష్, మేనేజ్‌మెంట్ సొసైటీ సభ్యులు మీలా మహదేవ్, అడ్వకేట్ శశిధర్, సవరాల సత్యనారాయణతోపాటు పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ టిఎస్ యూటిఎఫ్ 6వ జిల్లా మహాసభలలో భాగంగా ఆదివారం రెండవరోజు ప్రతినిధుల సభ టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన హుజూర్‌నగర్‌పట్టణంలోని టౌన్ హాల్‌లో జరిగింది. ఈ ప్రతినిధుల సభకు ముఖ్య అతిథిగా టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్‌సిని తక్షణమే ఏ మాత్రం జాప్యం చేయకుండా జూలై 2023 నుంచి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలల మరణ శాసనంగా మారిన జీవో నెంబర్ 25ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలల మూసివేత, విలీనం, ఏకోపాధ్యాయ పాఠశాలల ఏర్పాటును నిలిపివేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, 50 మంది విద్యార్థులకు పైగా ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సిహెచ్ రాములు, నాయకులు అనిల్‌కుమార్, జె. యాకయ్య, వెంకటయ్య, ఆర్.దామోదర్, ఎన్.నాగేశ్వరరావు, జె.కమల, వి.రమేష్, బిఅడం, సిహెచ్ రమేష్, డి.లాలు, కె.పాండురంగాచారి, కె.జ్యోతి, ఆడిట్ కమిటి కన్వీనర్ సాంబయ్య, సభ్యులు శ్రీనివాసచారి, సిహెచ్ గోవిందు, హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆర్.సైదులు, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, స్రవంతి, రేణుక పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు



ప్రజాపక్షం/రామన్నపేట: రామన్నపేట పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ తెలిపారు. పట్టణ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు బాగుండాలని కోరుతూ సామూహిక వ్రత పూజలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారి ఎం. శ్రీనివాస్ చార్యులు వ్రత పూజల అనంతరం దంపతులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉపేందర్ జానకి, కొంపెల్లి సురేష్ సుమలత, బాసరాజు అశోక్ కుమార్ ఇందు, తాటికొండ కిరణ్ కుమార్ స్వాతి, లవణం నరేందర్ పావని, లవణం బాలు భావన, సోమ నరసింహా చారి, గంజి నరేష్, కామిశెట్టి రాధా కిషన్, మంజుల, ఆదిలక్ష్మి , గంగుల రమ్య, సింధు, ఉష, దివ్య, జ్యోతి, హర్షిణి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్య పోటీలలో శ్రీపాద సిరివెన్నెలకు ప్రథమ బహుమతి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కూచిపూడి నాట్య పోటీలలో శ్రీపాద సిరివెన్నెలకు ప్రథమ బహుమతి లభించింది. గమిర్యాలగూడ పట్టణంలోని సిరిమువ్వ నాట్యాలయంలో నాట్య గురువు కలకొండ రాము వద్ద కూచిపూడి నృత్యం నేర్చుకుంటున్న విద్యార్థిని శ్రీపాద సిరివెన్నెల ఈ అరుదైన ఘనత సాధించారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, మంజీరా ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులోని అన్నమయ్య కళావేదికలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కూచిపూడి నాట్య సీనియర్ విభాగంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన శ్రీపాద సిరివెన్నెల సీనియర్ కేటగిరీలో ప్రథమ బహుమతిని దక్కించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ హెరిటేజ్ అండ్ కల్చర్ డైరెక్టర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతితో పాటు బాల కళా రత్న అవార్డును ఘనంగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాట్య గురువు కలకొండ రాము మాట్లాడుతూ శ్రీపాద సిరివెన్నెల 2020 నుంచి 2026 వరకు హైదరాబాద్, తిరుపతి, గుంటూరు, నల్గొండతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన పోటీలలో పాల్గొని ఎన్నో బహుమతులను సాధించారని తెలిపారు. తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం వల్లనే గత ఆరు సంవత్సరాలుగా పేరిణి, కూచిపూడి, భరత నాట్యం కళలను అభ్యసిస్తూనే, చదువులోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు.

కృష్ణ సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలుగు సినిమా అభివృద్ధికి స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ చేసిన సేవలు మరువలేనివని సేవారత్న అవార్డు గ్రహీత మిర్యాల శత్రయ్యపద్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వారి వాసవి మాతా టీం ఆధ్వర్యంలో ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతిపురం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పులిహోర, పెరుగు అన్నం, అల్పాహారం, రొట్టెలు, పండ్లతో పాటు చీరలను పంపిణీ చేశారు. అనంతరం గోశాలలోని గోమాతలకు 50 కిలోల తవుడు దాణాగా అందించి గోమాత దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో శివప్రియనగర్ సాయిబాబా ఆలయ చైర్మన్ విజయ, గుండా మల్లయ్య, దేసుగంట్ల జనార్ధన్, మాశెట్టి ఉపేందర్, రాయిని కుశకుమార్, గుండా వెంకటేష్, దేవకి రామకృష్ణ, బచ్చు ఆదినారాయణ, రేపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల రైతాంగానికి తీవ్ర అన్యాయం

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ ‌: వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన మండల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పొనుగోటి నరేందర్ ఆరోపించారు. మండలంలో తీవ్ర కరువు పరిస్థితులను విస్మరించి, కేవలం మధ్యస్థ కరువు మండలంగా ప్రకటించడం అత్యంత దారుణని ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను సరిగ్గా అంచనా వేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. మధ్యస్థ కరువు మండలంగా గుర్తించడం వల్ల రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడి, పంట నష్టపరిహారం, రుణ రీషెడ్యూల్ వంటి కీలక ప్రయోజనాలలో భారీగా కోత పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను, ఆర్థిక నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

స్వాములకు సేవ చేయడం పవిత్ర కార్యం



ప్రజాపక్షం/త్రిపురారం: కార్తీక మాసంలో దీక్షలు చేపట్టిన స్వాములకు సేవ చేయడం ఎంతో పవిత్ర కార్యమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు.ఆదివారం శుక్రవారం మండల కేంద్రంలో సాయిబాబా ఆశ్రమం నందు అయ్యప్ప స్వాములు,శివ స్వాములు, ఆంజనేయ స్వాములకు కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని స్వాములకు నిరంతరాయంగా నిర్వహిస్తున్న మాల దారుణస్వాములకు భోజనాల ఏర్పాటు కు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం మాలధారణ స్వాములు బుసిరెడ్డి పాండురంగారెడ్డి నీ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, గురు స్వామి చంచలరాంబాబు,అనుముల సుధాకర్ రెడ్డి,కొప్పు సోమయ్య,కరుణాకర్, కోటిరెడ్డి, సాయి రెడ్డి,చల్ల నాగి రెడ్డి,లోకేష్ రెడ్డి,కుమ్మరి విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ప్రజాపక్షం/మునగాల: విద్యాబుద్ధులు నేర్పిన ప్రాంగణంలోనే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. మునగాల మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో 2007/08కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం అదే పాఠశాల ప్రాంగణంలో ఒకరికొకరు కలుసుకుని పలకరించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం నృత్యాలు, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్, కృష్ణయ్య, రామిరెడ్డి, బ్రహ్మానందం, మౌలాన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/రామన్నపేట ‌: పట్టణ కేంద్రంలోని నిరుపేద మిర్యాల యాదయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో మృతదేహాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రామన్నపేట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, నాయకులు ఎండి. నాసర్, ఎండి. అక్రమ్, బండ లింగస్వామి, కక్కిరేణి రవీందర్, ఆముద లక్ష్మణ్, ఈతపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వర స్నేహం వేడుకల్లో కళాకారుల సందడి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పాటలు, నృత్య ప్రదర్శనలతో స్వర స్నేహం జిల్లా వేడుక కోలాహలంగా సాగింది. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్‌లో స్వర స్నేహం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం కళాకారుల ప్రదర్శనలతో అందరినీ అలరించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు చెందిన కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ గాత్రంతో, నృత్యాలతో ప్రతిభను చాటుకున్నారు. ఒక్కొక్కరు తమదైన శైలిలో ప్రదర్శనలు ఇస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా స్వర స్నేహం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీమాన్ గోపాల్ ఆచార్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన కళాకారులు ఉన్నప్పటికీ వారికి తగిన వేదికలు లభించడం లేదన్నారు. అలాంటి కళాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో స్వర స్నేహం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభా పాటవాలను తగిన సందర్భాల్లో ప్రదర్శించి కళారంగంలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ నృత్యరీతులతో చిన్నారులు చేసిన ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పాటలు, నృత్యాలతో వేదికకు మరింత కళాత్మక శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన కళాకారులకు తెలంగాణ యువజన కాంగ్రెస్



రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ బహుమతులతో పాటు భోజన వసతి కల్పించారు. కళాకారులను ప్రోత్సహించేందుకు ఆయన అందించిన సహకారంపై నిర్వాహకులు అభినందనలు తెలిపారు.ఈ వేడుకలో స్వర స్నేహం జిల్లా అధ్యక్షురాలు కర్పూరం జ్యోతి, పెరంబుదూర్ స్వర్ణమంజరి, జ్యోతి, శ్రావ్య, సౌమ్య, భిక్షపతి, గాయత్రి, నిర్మల, కళ్యాణ్, జయరాజ్, బీసీ సంఘం ప్రతినిధులు, వివిధ ప్రాంతాల కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) విశ్వ రాంప్రసాద్ బావమరిది మనోజ్ కుమార్‌హిమబిందు వివాహ వేడుకకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గుత్తా అమిత్ రెడ్డితో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

పాదయాత్రకు స్వాగతం

ప్రజాపక్షం/తుర్కపల్లి: తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసిఆర్ రావాలనే దృఢ సంకల్పంతో సిరిసిల్ల జిల్లా ముస్త్యాలపల్లి మండల్ నుండి కొండా శ్రీనివాస్ రెడ్డి బృందం ఈ నెల 10వ తేదీ నుండి పాదయాత్రగా ప్రయాణం చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా ఆదివారం సిద్ధిపేట, యాదాద్రి నుండి పాదయాత్ర చేసుకుంటు తుర్కపల్లి మండలానికి చేరుకున్న సందర్భంగా పాదయాత్ర బృందానికి మండల బిఆరెస్ పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు రాజేష్ నాయక్, మాజీసర్పంచ్ ఇమ్మడి మల్లప్ప,సురేష్, మంజుల మహీందర్, నాయకులు భద్రు నాయక్, రాసాల ఐలేష్ యాదవ్, షాధుల్ల పాల్గొన్నారు.



గరిమెళ్ల బాలకృష్ణ జయంతి ఉత్సవాలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ పద్మశ్రీ గరిమెళ్ల బాలకృష్ణ జయంతి ఉత్సవాలను పట్టణంలోని వెంకటేశ్వరాలయ వేదికలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ల రామచంద్రరావు, కళా కేంద్రం అధ్యక్షులు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లబట్ల వెంకట లక్ష్మీ నారాయణ శర్మ, డి.శ్రీనివాస శర్మ, పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి బాలు సుధ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీజ, హౌసింగ్ బోర్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గరిమెళ్ల బాలకృష్ణ కళా వైభవానికి చిరునామాగా నిలిచారని, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని కొనియాడారు .ఈ వేడుకల్లో గాయకులు, కళాకారులు కృష్ణమోహన్, సత్యనారాయణ, వీర ప్రతాప్, ఎల్లయ్య, కరుణాకర్, అరవింద్ శర్మ, మధు, సుదర్శన్, శైలజ, సరస్వతి, సుజాత, అందాలు, నాగమణి, మౌనిక, సాయిసుజిత, నాగేందర్, దామోదరచారి, భిక్షపతి తమ అద్భుతమైన కళాప్రతిభతో, గానామృతంతో కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.

ఆర్మీ జవాన్‌కు ఆర్టీఐ కమిషనర్ నివాళి



ప్రజాపక్షం/తుర్కపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఆర్మీ జవాన్ పల్లపు మహేందర్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆదివారం పరామర్శించి జవాన్ మహేందర్ కు నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే దేశ సేవలో భాగంగా ఆర్మీ ఉద్యోగం సాధించి, అనతి కాలంలో మృత్యు ఒడికి చేరిన జవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని, కన్నీటి పర్యంతం అవుతున్న వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య, ఉపసర్పంచ్ గోనె జహంగీర్, గ్రామస్తులు డొంకెన సత్తయ్య, ఓర్సు భిక్షపతి, వల్లెపు మహేందర్, డొంకెన ప్రభాకర్, అనిల్ ఉన్నారు.

బిఆర్ఎస్ నేతలారా... గత పదేళ్ల పాలనను మరిచిపోయారా?

ప్రజాపక్షం/అనంతగిరి: ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఫించన్ల పంపిణీపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను చనుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కు మధుసూదన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పదేళ్ల పాలనలో జరిగిన విషయాలను మరిచిపోయి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దళితబంధు, బిసి బంధు పథకాల కింద నిజమైన అర్హులందరికి కాకుండా మీ పార్టికి చెందిన వారికే ప్రాధాన్యత ఇచ్చిన విషయం ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలులోఓ రాజకీయ జోక్యం, పక్షపాతం జరిగాయన్న ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్నించే ముందు గత పేదళ్లలో మీ పాలనలో ఎంత మంది అర్హులకు న్యాయం చేశారో చెప్పాలని నిలదీశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాల్సింది పోయి, రాజకీయ విమర్శలతో ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు.

కాంగ్రెస్ నాయకుడి పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/రామన్నపేట: మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లం మల్లయ్య పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రహదారి బంగ్లాలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, నాయకులు బొడ్డు సురేందర్‌రావు, గోదాస్ శ్రీమన్నారాయణ, ఆముద లక్ష్మణ్, కక్కిరేణి రవీందర్, నోముల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం



ప్రజాపక్షం/మోటకొండూర్: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వివేర కన్వెన్షన్ హాల్ లో నాంచారిపేట గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు పిసరి శ్రీకాంత్ రెడ్డి భావమరిది నవీన్ వివాహ వేడుకలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి లు పాల్గొని నూతన వధువారులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి పట్టణానికి చెందిన తంతరపల్లి బలరాజు ఇటీవలే మృతి చెందగా తన చిననాటి పదవ తరగతి 1992/93 బ్యాచ్ బాల్యమిత్రులు ఆదివారం దశదిన కర్మలో పాల్గొని బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.35వేల ఆర్థిక సాయాన్ని అందజేసి స్నేహ బంధాన్ని చాటారు. మైల ఐలయ్య,చిక్క మంగ,యాట సత్యనారాయణ ఒంటెద్దు నరేందర్ దోర్నాల గణేష్ కేసారం దామోదర్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి రాజు రెడ్డి మార్కండేయ వెంకటేష్ గుడ్ల మధు తదితర స్నేహితులు దశదిన కర్మలో పాల్గొన్నారు.

